ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 13.04.2025 సమయం.12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. హర్యానాలో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు.
2. అంబేద్కర్ దార్శనికత నుండి యువత స్ఫూర్తి పొందాలని కేంద్ర యువజన,క్రీడా వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ మన్ సుఖ్ మాండవీయ అన్నారు.
3. సూడాన్ సాయుధ దళాలు (SAF) చేసిన ఆరోపణలు నిరాధారమైనవని అంతర్జాతీయ న్యాయస్థానం ముందు జరిగిన విచారణలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పేర్కొంది.
4. ఐపీఎల్ టీ20 క్రికెట్ మ్యాచ్ ల పరంపరలో భాగంగా ఈ రోజు రాజస్థాన్ రాయల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జైపూర్‌లో పోటీ జరుగుతుంది.

----------------------

**DELHI-WALKATHON**

బాబా సాహేబ్ అంబేద్కర్ బోధించిన మార్గంలో తమ ప్రభుత్వం నడుస్తోందని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా న్యూఢిల్లీలో జరిగిన వాకథాన్ ను ఆమె జెండా ఊపి ప్రారంభించారు. రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ ప్రవచించిన నియమాలను తమ ప్రభుత్వం ఆచరిస్తోందని చెప్పారు. ప్రజలకు సరైన న్యాయం, ఆరోగ్య రక్షణ, సమానత్వం అందేలా తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ఢిల్లీ ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

అంబేద్కర్ జ్ఞాపకాలను ప్రతి విద్యార్థి గుర్తుంచుకునేలా ఒక కార్యక్రమాన్ని తమ ప్రభుత్వం అమలు చేసిందని చెప్పారు.

**------------ బైట్ రేఖా గుప్తా --------**

**NSD**

**DAY BIHAR MANDAVIYA**

అంబేద్కర్ దార్శనికత నుండి యువత స్ఫూర్తి పొందాలని కేంద్ర యువజన,క్రీడా వ్యవహారాల మంత్రి డాక్టర్ మన్ సుఖ్ మాండవీయ సూచించారు. పాట్నాలో జైభీం యాత్రను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మై భారత్ వాలంటీర్లను. యువతను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వాలతో కూడిన అంబేద్కర్ దృక్కోణాన్ని యువత అలవర్చుకోవాలని ఆయన సూచించారు. రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని మంత్రి డాక్టర్ మన్ సుఖ్ మాండవీయ పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్న పంచ ప్రాణ కార్యక్రమాన్ని యువత అనుసరించాలని మంత్రి సూచించారు. వికసిత్ భారత్ కు ఈ కార్యక్రమం మార్గదర్శిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

NSD

**IMD WEATHER**

అస్సాం, మేఘాలయలలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. కేరళ, మాహే, కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, రాయలసీమ తెలంగాణ, దక్షిణ కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కరైకల్ లో కూడా ఉరుముల మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.జార్ఖండ్, బీహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లలో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని IMD తెలిపింది. వచ్చే రెండు-మూడు రోజుల్లో దేశ తూర్పు, ఈశాన్య ప్రాంతాల్లో ఇవే పరిస్థితులు ఉంటాయని ఆ శాఖ తెలిపింది. ఈరోజు, కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలలోని కొన్ని ప్రాంతాల్లో వేడి పరిస్థితులు ఉంటాయని పేర్కొంది.

**NSD**

**PM-VAISAKHI**

ఈరోజు వైశాఖి పర్వదిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలోకి కొత్త ఆశ, ఆనందం, సమృద్ధిని తెస్తుందని ఆయన సోషల్ మీడియా పోస్ట్‌లో ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పండుగ ఐక్యత, కృతజ్ఞతల స్ఫూర్తిని జరుపుకుంటుందని మోదీ పేర్కొన్నారు.

**NSD**

**PM - JALLIANWALA BAGH**

జలియన్ వాలాబాగ్ అమరవీరులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాళులర్పించారు. రాబోయే తరాలు ఆ అమరవీరుల స్ఫూర్తిని ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటాయని ఆయన ఒక సామాజిక మాధ్యమ పోస్ట్‌లో పేర్కొన్నారు. జలియన్ వాలాబాగ్ ఘటన మన దేశ చరిత్రలో ఒక చీకటి అధ్యాయం అని ఆయన పేర్కొన్నారు. ఆ అమరవీరుల త్యాగం భారత స్వాతంత్ర్య పోరాటంలో ఒక ప్రధాన మలుపుగా మారిందని మోదీ వివరించారు.

**NSD**

**UAE - SUDAN - ICJ**

సూడాన్ సాయుధ దళాలు (SAF) చేసిన ఆరోపణలు నిరాధారమైనవని అంతర్జాతీయ న్యాయస్థానం ముందు జరిగిన విచారణలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పేర్కొంది. విశ్వసనీయమైన ఆధారాలను సమర్పించడంలో సూడాన్ దళాలు విఫలమయ్యాయని ఎమిరేట్స్ వివరించింది. చట్టబద్ధమైన ఆధారం లేని బలహీనమైన, చట్టవిరుద్ధమైన కేసును సూడాన్ దళాలు పెట్టాయని పేర్కొంది. 600 మిలియన్ US డాలర్లకు పైగా సహాయం అందించడానికి ఐక్యరాజ్యసమితితో సహా భాగస్వాములతో ఎమిరేట్స్ నిమగ్నమై ఉందని పేర్కొంది. జాతి, మతం, లింగం లేదా రాజకీయ అనుబంధంతో సంబంధం లేకుండా అవసరమైన వారందరికీ చికిత్స అందించే వైద్యులు నర్సులతో చాడ్, దక్షిణ సూడాన్‌లలో క్షేత్ర స్థాయి ఆసుపత్రులను ఎమిరేట్స్ ఏర్పాటు చేసిందని వివరించింది. ప్రస్తుత అంతర్యుద్ధంలో జరుగుతున్న మారణహోమంలో ఎమిరేట్స్ భాగస్వామిగా ఉందని ఆరోపిస్తూ సూడాన్ దాఖలు చేసిన కేసును అంతర్జాతీయ న్యాయస్థానం విచారిస్తోంది. పారామిలిటరీ దళాలకు

వ్యతిరేకంగా సుడాన్ సైన్యాన్ని ఇరుకున పెట్టిన రెండేళ్ల వివాదం పదివేల మంది మరణాలకు దారితీసింది. పశ్చిమ డార్ఫర్‌లోని అరబ్బులు కాని మసాలిట్ జనాభాను తుడిచిపెట్టే లక్ష్యంతో ఎమిరేట్స్... ఆర్ఎస్ఎఫ్‌కు ఆయుధాలు సమకూర్చుతోందని సూడాన్ ఆరోపిస్తోంది.

**NSD**

**AUSSOM - SOMALIA**

సోమాలియాలో సహకార వ్యవస్థను స్థిరీకరణ చేసే ప్రయత్నాలను బలోపేతం చేయడానికి సోమాలియా ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని ఆఫ్రికన్ యూనియన్ మిషన్ హామీ ఇచ్చింది. 65వ స్థాపన వార్షికోత్సవం సందర్భంగా సోమాలి నేషనల్ ఆర్మీ (SNA)కి ఆ మిషన్ అభినందనలు తెలిపింది. మిషన్ కార్యనిర్వాహక అధిపతి సివుయిలే బామ్, సోమాలియాను భద్రపరచగల బలమైన సైన్యాన్ని నిర్మించడానికి సోమాలి అధ్యక్షుడు హసన్ షేక్ మహ్మద్ చేస్తున్న ప్రయత్నాలకు అంతర్జాతీయ భాగస్వాములు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రజలను రక్షించడానికి, ప్రధాన సరఫరా మార్గాలను కాపాడటానికి, అల్ షబాబ్ ఉగ్రవాదుల నియంత్రణలో ఉన్న ప్రాంతాలను విముక్తి చేయడానికి సోమాలియా ప్రభుత్వం, అక్కడి జాతీయ సైన్యంతో కలిసి పనిచేయడానికి మిషన్ నిబద్ధతను బామ్ వివరించారు.

**NSD**

**MORN. PM-HARYANA**

హర్యానాలో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. హిసార్ నుండి అయోధ్యకు వాణిజ్య విమానాన్ని ప్రారంభిస్తారు. హిసార్ విమానాశ్రయం కొత్త టెర్మినల్ భవనానికి శంకుస్థాపన చేసిన అనంతరం బహిరంగ సభలో ప్రసంగిస్తారు. మౌలిక విద్యుత్ సదుపాయాలను పెంపొందించడానికి యమునానగర్‌లో 800 మెగావాట్ల ఆధునిక థర్మల్ పవర్ యూనిట్ దీన్‌బంధు ఛోటు రామ్ థర్మల్ పవర్ ప్లాంట్‌కు మోదీ శంకుస్థాపన చేస్తారు. యమునానగర్ లోని ముకరబ్‌పూర్‌లో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్‌కు కూడా శంకుస్థాపన చేస్తారు. భారతమాల పరియోజన కింద దాదాపు

1,070 కోట్ల రూపాయల విలువైన 14.4 కిలోమీటర్ల రేవారీ బైపాస్ ప్రాజెక్టును ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. దీని వల్ల ఢిల్లీ-నార్నౌల్ మధ్య ప్రయాణ సమయం దాదాపు గంట తగ్గుతుంది.

**NSD**

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-------------------------

## VIBRANT BUILDCON 2025

నిర్మాణ సామగ్రి తయారీదారులు నేరుగా పాల్గొనే "వైబ్రంట్ బిల్డ్ కాన్ 2025" ప్రదర్శన ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభమవుతుంది. ఇది దేశంలోనే అతిపెద్ద నిర్మాణ సామగ్రి ప్రదర్శన. ఈ ప్రదర్శనను కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ న్యూఢిల్లీలోని యశోభూమి కన్వెన్షన్ సెంటర్‌లో ప్రారంభిస్తారు. బ్లూజోన్, కాపెక్సిల్ వాణిజ్య మంత్రిత్వ శాఖ సహకారంతో ఈ ప్రదర్శన జరుగుతుంది. 250కి పైగా ప్రదర్శకులు, 700 కి పైగా అంతర్జాతీయ కొనుగోలుదారులు, 50 వేలకు పైగా స్వదేశీ సందర్శకులు పాల్గొంటారు. ఈ ఎక్స్ పోలో అమెరికా, మెక్సికో, బ్రెజిల్, బ్రిటన్, స్పెయిన్, UAE ఉత్తర అమెరికా, లాటిన్ అమెరికా, యూరప్, ఆఫ్రికా, ఆగ్నేయాసియాతో సహా 60 కి పైగా దేశాల నుండి కొనుగోలుదారులు పాల్గొంటారు. ఇది భారత ఉత్పత్తిదారులకు వస్తువుల ఎగుమతులు, OEM భాగస్వామ్య అవకాశాలను కల్పిస్తుంది.

**NSD**

## IPL

ఐపీఎల్ టీ20 క్రికెట్ మ్యాచ్ ల పరంపరలో భాగంగా ఈ రోజు రాజస్థాన్ రాయల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జైపూర్‌లో పోటీ జరుగుతుంది. ఈ మధ్యాహ్నం మూడున్నర గంటలకు ఈ పోటీ ప్రారంభమవుతుంది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగే మరొక మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్ జట్ల మధ్య పోటీ జరుగుతుంది. ఈ

మ్యాచ్ రాత్రి ఏడున్నర గంటలకు ప్రారంభమవుతుంది. నిన్న రాత్రి  హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు  పంజాబ్ కింగ్స్ జట్టును 8 వికెట్ల తేడాతో ఓడించింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున అభిషేక్ 141 పరుగులు చేసి, ఐపీఎల్ చరిత్రలో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన భారత ఆటగాడిగా నిలిచారు. పంజాబ్ కింగ్స్ తరఫున అర్ష్ దీప్ సింగ్, చాహల్ ఒక్కో వికెట్ తీశారు. ముందుగా బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 245 పరుగుల భారీ స్కోరు చేసింది.

**NSD**

**ఎండ్**

ఆకాశవాణి జాతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి మధ్యాహ్నం 1 గంటా 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.

---------------------------

**VISHNU DP-I 13.04.2025**

**PM - JALLIANWALA BAGH**

Prime Minister Narendra Modi has paid homage to the martyrs of Jallianwala Bagh. In a social media post, he said that the coming generations will always remember the martyr's indomitable spirit. He said that it was a dark chapter in our nation’s history. Mr. Modi added that their sacrifice became a major turning point in India’s freedom struggle.

**<><><> AMAN/0907 HRS**

**VISHNU DP-I 13.04.2025**

**PM-VAISAKHI**

Prime Minister Narendra Modi has extended greeting to the citizens on the Baisakhi today. In a social media post, he said that the festival brings new hope, happiness and abundance into everyone's life. Mr Modi added that the festival celebrates the spirit of togetherness, gratitude and renewal.

**<><>AMAN/0914**

**VISHNU DP-I I 13.04.2025**

**AUSSOM - SOMALIA**

The African Union Support and Stabilisation Mission in Somalia (AUSSOM) pledged to work closely with the Somali government to strengthen stabilisation efforts. Sources repotred that the acting Head of AUSSOM Sivuyile Bam, who extended congratulations to the Somali National Army (SNA) on the 65th anniversary of its founding, urged the international partners to support Somali President Hassan Sheikh Mohamud in his ongoing efforts to build a strong army capable of securing Somalia. Bam reaffirmed AUSSOM's commitment to working closely with the Somali government and the SNA to protect civilians, safeguard major supply routes, and liberate areas under the control of al Shabab militants.

**<><><> REETU/IANS/0833 HRS**

**VISHNU MP-II 13.04.2025**

**UAE - SUDAN - ICJ**

The United Arab Emirates (UAE) said that the allegations made by the Sudanese Armed Forces (SAF) were baseless and firmly rejected these during a hearing before the International Court of Justice. UAE's Ministry of Foreign Affairs said, the SAF failed to present any credible evidence, thereby exposing a weak and illegitimate case with no legal basis, and failed to meet any evidentiary standard. It added the UAE has engaged with partners, including the United Nations, to deliver over 600 million US dollars of assistance and has established field hospitals in the neighboring states of Chad and South Sudan to assist those fleeing the fighting with doctors and nurses treating all of those in need, regardless ofethnicity, religion, gender or political affiliation.

The International Court of Justice (ICJ) is hearing a case brought by Sudan accusing the UAE of being complicit in the genocide during the current civil war. The two-year conflict, which has pitted Sudan's army against the paramilitary Rapid Support Forces (RSF), has led to tens of

thousands of deaths and forced more than 12 million from their homes. Sudan alleges that the UAE has been arming the RSF with the aim of wiping out the non-Arab Massalit population of West Darfur.

**<><><> REETU/NET/0646 HRS**

## PM - Haryana

Prime Minister Narendra Modi will visit Haryana tomorrow on the occasion of Ambedkar Jayanti. He will travel to Hisar in the morning and flag off commercial flight from Hisar to Ayodhya and lay the foundation stone of the new terminal building of Hisar airport. Mr Modi will also address a public meeting. Thereafter, Prime Minister will inaugurate and lay the foundation stone of development projects in Yamunanagar and address the gathering on the occasion. Boosting power infrastructure in the region along with the vision of electricity reaching the last mile, Mr Modi will lay the foundation stone of 800 MW modern thermal power unit of Deenbandhu Chhotu Ram Thermal Power Plant at Yamunanagar. Taking forward the vision of GOBARDhan scheme, Prime Minister will lay the foundation stone of a Compressed Biogas Plant in Mukarabpur, in Yamunanagar. Mr Modi will also inaugurate the 14.4 km Rewari Bypass project, worth around 1,070 crore rupees under the Bharatmala Pariyojana.

**<><><>**

.

**KAH:ABHISHEK DP-I 13.04.2025**
**DAY BIHAR MANDAVIYA**

Union Minister of Youth Affairs and Sports Dr. Mansukh Mandaviya today appealed to the youth to imbibe inspiration from Dr. Bhim Rao Ambedkar's vision of equality, justice and fraternity to build the Developed India.

Dr. Mandaviya was addressing youths and volunteers of My Bharat at historic Gandhi Maidan in Patna before flagging off the Jai Bhim Yatra organised by the Ministry of Youth Affairs and Sports. He said, youths of the country must respect and adhere to the spirit of the Indian Constitution.

**S/B Dr. Mansukh Mandaviya**

Dr. Mandaviya urged youths to follow the Panch Pran ( पंच प्रण ) suggested by Prime Minister Narendra Modi from the ramparts of Lal Quila

fort. He said it shows the pathway to Viksit Bharat.

The Union Minister said it is necessary to take Pride in our root moving forward with unity and inculcate the spirit of "Nation First" with focus on a sense of duty and responsibility among Indian citizens.

**S/B Dr. Mansukh Mandaviya**

Dr. Mandaviya said PM Modi has a vision that one lakh youth leaders should be groomed and for this My Bharat drive has been launched. He added that so far 1.75 crore youths have joined My Bharat.

**S/B Dr. Mansukh Mandaviya**

Earlier , Dr. Mandaviya flagged off the Padyatra from the iconic Gandhi Maidan. Proceeding through various parts of the capital city Patna the padyatra culminated at the Dr. Ambedkar statue near Patna High Court.

A cleanliness drive and garlanding of Dr. Ambedkar's statue was also held.

At the inauguration point the Preamble of Indian Constitution was recited by young volunteers. Several volunteers of My Bharat and Young Achievers, State Ministers, MPs, MLAs and political leaders attended the event.

The Jai Bhim Padyatra has been organized in view of the birth anniversary of Dr. Ambedkar and celebration of 75 years of the Indian Constitution.

**DHARMENDRA / PATNA/ MAIL 1140 HRS**

**KAH DP-I 13.04.2025**

**DELHI-WALKATHON**

Delhi Government today organized a walkathon in the national capital on the occasion of Dr Bhimrao Ambedkar Jayanti. Chief Minister Rekha Gupta flagged off the walkathon in which thousand of children participated. Speaking at the event, She said that the Delhi government is dedicated to adhering to the path established by Babasaheb, upholding the principles he set forth, and ensuring that the populace receives appropriate education, healthcare, and equality. She further mentioned that the government has implemented a program whereby every child will learn about him and honor his memory.

**BYTE- REKHA GUPTA**

**https://x.com/i/status/1911253596219355645**

The Ambedkar Jayanti commemorating Dr BR Ambedkar's birth anniversary, is observed every year on 14th April.

**<><>AMAN/1117**

JEETENDRA NP-I 12.04.2025

**VIBRANT BUILDCON 2025**

Union Minister of Commerce and Industry, Piyush Goyal, will inaugurate Vibrant Buildcon 2025, India’s largest building materials and construction expo, at Yashobhoomi Convention Centre, New Delhi tomorrow. The event, organized by Bluezone and supported by Capexil and the Ministry of Commerce, will feature 250+ exhibitors, 700+ global buyers, and 50,000+ domestic visitors across a 27,000 square meters exhibition area. The expo will bring together buyers from over 60 countries, including the USA, Mexico, Brazil, UK, Spain, UAE, and other regions across North America, Latin America, Europe, Africa, South East Asia, and more. It offers unmatched export, OEM, and joint venture opportunities for Indian manufacturers. India’s construction market, currently valued at 884.72 billion US dollars in 2023, is on a high-growth trajectory, expected to touch 2,134.43 billion US Dollars by 2030, growing at a Compound Annual Growth Rate (CAGR) of 12.6 percent from 2024 to 2030. Rapid urbanization and large-scale infrastructure projects including roads, railways, and industrial corridors are propelling this momentum.
PTI/0138HRS

**VISHNU MP-I**

**13.04.2025**

**MORN. IMD WEATHER (WITH V/C)**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Assam and Meghalaya today. The Met Department also predicted thunderstorms along with gusty winds and lightning over Kerala, Mahe, Coastal Andhra Pradesh, Yanam, Rayalaseema and Telangana. More from our correspondent

**(V/C BHANU/AMAN in NETIA)**

***The weather department predicted thunderstorms with lightning over South Interior Karnataka, Tamil Nadu, Puducherry, Karaikal, Coastal and North Interior Karnataka. The IMD added***

***that thunderstorms and gusty winds are also likely to prevail over Jharkhand, Bihar, Madhya Pradesh and Uttar Pradesh. Similar conditions are expected over East and Northeast India over the two-three days. Further, the IMD predicted Heat wave conditionsat isolated places over Coastal Andhra Pradesh and Yanam. The IMD added that heatwave conditions are likely to prevail in West and East Rajasthan, West Madhya Pradesh, Gujarat, Punjab and Haryana from the 14th to the 18th of this month. Bhanu Pratap Singh Akashvani News Delhi.***

**<><><> CB/BHANU/PALLAVI/0609 HRS**

**IPL**

In the Indian Premier League T20 Cricket, Sunrisers Hyderabad defeated Punjab Kings by eight wickets in Hyderabad last night. Today, Rajasthan Royals will host Royal Challengers Bengaluru in Jaipur from 3:30 PM. While in the second clash of the day, Delhi Capitals will face Mumbai Indians in Delhi. The match will begin at 07:30 PM.<>

**<><><>**